క్లుప్తంగా

దివ్యాంగుల ఉసురు తగులుతుంది



మల్లిపూడి సలీం (ఫైల్)

గోపాలపురం: దివ్యాంగుల పింఛన్లు తొలగింపు అన్యాయమని గోపాలపురం మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకుడు మల్లిపూడి సలీం అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2024 మార్చి ఎన్నికల నాటికి 66,34,372 మందికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పింఛన్లు అందించగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 62,19,472 మందికి మాత్రమే ఇస్తున్నారని, కూటమిలో 4.15 లక్షల మందికి నిర్దాక్ష్యంగా పింఛన్లు తొలగించడం అన్యాయమన్నారు. విధివంచితులైన దివ్యాంగుల పట్ల కనీసం జాలీ కూడా లేకుండా కూటమి నాయకులు దొంగలుగా చూస్తున్నారని, కూటమి ప్రభుత్వానికి ఉసురు తగులుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, నరేంద్ర మోడీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

మాజీ హోంమంత్రి కుటుంబానికి పరామర్శలు



బాబూరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

దేవరపల్లి: మాజీ హోంమంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇంచార్జి తానేటి వనిత దంపతులను గురువారం పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి వివిధ విభాగాల నేతలు పరామర్శించారు. వనిత మావయ్య ఇటీవల స్వర్గస్తులైన విషయం విధితమే. దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు, పార్టీ మండల అధ్యక్షులు కూచిపూడి సతీష్, జిల్లా అధికార ప్రతినిధి గడా జగదీష్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కుసులూరి వెంకటసతీష్, నాయకులు దుగ్గిన గంగాధర్, కామిశెట్టి దుర్గారావు, వెలగా శ్రీనివాసరావు, గుత్తికొండ అచ్యుతరావు, కొఠారు వెంకటసుబ్బారావు, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

వనితను పరామర్శించిన డాక్టర్ గూడూరి

నల్లజర్ల: గోపాలపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తానేటి వనిత, శ్రీనివాస్ దంపతులను వైఎస్సార్ సీపీ రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తాడేపల్లిగూడెంలో ఆమె ఇంటివద్ద గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా తానేటి బాబూరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రాజమండ్రి, నల్లజర్లకు చెందిన పలువురు పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

నిమజ్జన ప్రాంతాల పరిశీలన

నిడదవోలు: వినాయక విగ్రహాలను నిమజ్జన సమయంలో నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ సూచించారు. పట్టణంలోని గురువారం పశ్చిమ డెల్టా ప్రధాన కాలువ ప్రాంతంలో నిమజ్జనానికి అనువైన స్థలాలను అధికారులతో ఆయన పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉత్సవ కమిటీలు పోలీసులు తెలిపిన నిబంధనలను తప్పకుండా పాటించాలని కోరారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

చాగల్లు: గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి చాగల్లులో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు శ్రోతలను ఉత్సాహపరిచాయి. తెలగా సంఘం కళావేదికపై టీవీ ఆర్టిస్ట్ ఎస్.భారతి ఆధ్వర్యంలో హరికథా కాలక్షేపం నిర్వహించారు. అనంతరం ఖరగ్‌పూర్, వికాస్ నాట్యమండలి సభ్యులు చిన్నారులతో ప్రదర్శించిన కూచిపూడి నృత్యప్రదర్శన అకట్టుకుంది. వర్తక సంఘం కళావేదికపై హరికథ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ గాయత్రి నృత్యకళానికేతన్ వారిచే భరత నాట్యం కార్యక్రమం నిర్వహించారు.

దండాలయ్యా..ఉండ్రాళ్లయ్యా

నిడదవోలు రూరల్: గణపతి నవరాత్రి మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు గ్రామాల్లో గణనాథులను మండపాల్లో ప్రతిష్ఠించి పూజలు ప్రారంభించారు. క్లస్టర్ పరిధిలోని గోపాలపురం, నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గాల్లో వినాయక చవితి ఉత్సవాలు వాడవాడలా బుధవారం అత్యత్యంగా వైభవంగా ప్రారంభించారు. గ్రామాల్లో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి విభిన్న రూపాల్లో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు వినాయకుడి మండపాల వద్ద పూజలు చేశారు. సమిశ్రగూడెం, డి.ముప్పవరం, కలవచర్ల, పెండ్యాల, శెట్టిపేట, పందలపర్రు, తాడిమళ్ల, గోపవరం, పురుషోత్తపల్లి, కోరుమామిడి తదితర గ్రామాల్లో వివిధ రూపాల్లో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేశారు.

దేవరపల్లి: వినాయక చివితి నవరాత్రి ఉత్సావాలను పురస్కరించుకుని దేవరపల్లిలోని పలు మండపాలను మండల పరిషత్ అధ్యక్షుడు కేవీకే దుర్గారావు, వైఎస్సార్ సీపీ నాయకులు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి డి.సువర్ణరాజు, టీడీపీ నాయకులు సందర్శించి పూజలు చేశారు. స్థానిక పీహెచ్‌సీ వద్ద సుమారు 12 అడుగుల భారీ గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మండలంలో సుమారు 120 మండపాలను ఏర్పాటు చేసినట్టు సమాచారం.

నిడదవోలు: నియోజవర్గంలో వాడవాడల వినాయక చవితి ఉత్సవాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని గణేశ సెంటర్లో వేంచేసియున్న పూజా గణపతి, కుమారస్వామి ఆలయం వద్ద హైదరాబాదు నుంచి తీసుకువచ్చిన 18 అడుగుల వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు.



డి.ముప్పవరంలో భారీ గణనాథుడితో కమిటీ సభ్యులు



దేవరపల్లి పీహెచ్‌సీ వద్ద ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం

తాళ్లపూడి: వినాయక చవితిని పరస్కరించుకుని తాళ్లపూడి మండలంలో అన్ని గ్రామాల్లోను పెద్ద సంఖ్యలో మండపాల్లో వినాయక విగ్రహలను ఏర్పాటు చేసారు. దింతో గ్రామాల్లో సందడి నెలకొంది. గురువారం రెండోవ రోజు సైతం వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన మండపాల్లో అర్చకులు చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తాళ్లపూడి(కొవ్వూరు): పట్టణంలో పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. గోదావరి గట్టు శివాలయం వద్ద, మెరక వీధిలో, ఇందిరమ్మకాలనీలో, బ్రిజ్జిపేట వాంబే కాలనీలో, ఫ్యాక్టరీ రోడ్డు, లాంచీరేవు వద్ద, కంఠమణి వారి వీధితో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పలువురు వైఎస్సార్ సీపీ, టీడీపీ నాయకులు పూజల్లో పాల్గొన్నారు.

వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం

- పనులు చేపట్టకపోవడంపై అభ్యంతరం
- కొత్తగా 28 అంశాలకు ఆమోదం

తాళ్లపూడి(కొవ్వూరు): పట్టణంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని, గత కౌన్సిల్ సమావేశాల్లో అమోదించిన పనులు కాకుండా, వేరోక కొత్త పనులు చేపట్టడం పట్ల కౌన్సిల్ సభ్యులు సమావేశంలో అభ్యతరం వ్యక్తం చేశారు. కొవ్వూరు మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని చైర్‌పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సందీప్ కుమార్ పాల్గొన్నారు. కౌన్సిలర్లు పలు సమస్యలను సమావేశంలో చైర్‌పర్సన్, కమిషనర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. 22వ వార్డు కౌన్సిలర్ కంఠమనేని రమేష్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని, దీనిపై గత కౌన్సిల్లో అమోదం పొందిన అభివృద్ధి పనులను నిలిపివేసి, పట్టణ శివారు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని రూ.29 లక్షలు కేటాయించడం సరికాదన్నారు. వెంటనే అమోదం పొందిన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. టీడీపీ ఫ్లోర్ లీడర్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అభివద్ధి పనులకు నిధులు విడుదల కాక కాంట్రాక్టర్లు పనులు నిర్వహించేందుకు ముందుకు రాలేదని అందువల్ల పనులు నిలిచి పోయాయన్నారు. అభివృద్ధి పనులను విడతలవారీగా చేపడతామన్నారు. పట్టణ అభివృద్ధిలో పార్టీలకతీతంగా కౌన్సిల్ సభ్యులు అందరూ స్నేహ భావంతో పనిచేసి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం పలువురు సభ్యులు ఆయా వార్డుల్లోని సమస్యలను సమావేశంలో చర్చించి పరిష్కరించాలన్నారు.



మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు



కౌన్సిల్‌లో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రత్నకుమారి, చిత్రంలో ఎమ్మెల్యే ముప్పిడి

అజెండా అమోదం..

24 అంశాలతో కూడిన అజెండాతో పాటు, మరో నాలుగు అంశాలతో కూడిన అదనపు అజెండాను ప్రవేశపెట్టారు. అజెండాలో ఉన్న 28 అంశాలను కౌన్సిల్ సభ్యులు పరిశీలించి అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సందీప్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ గండ్రోతు అంజలి, కౌన్సిలర్లు రుత్తల భాస్కర్ రావు, పిల్లలమర్రి మురళీకృష్ణ, మదిపట్ల సాయిగీత, చాందిని, అంకోలు లిల్లీ, బత్తి నాగరాజు, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలి



దేవరపల్లిలో ఆందోళన నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

దేవరపల్లి: విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్.భగవత్ పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండ్ వద్ద గురువారం విద్యుత్ ఉద్యమ అమరవీరుల ప్రతిజ్ఞ దినం కార్యక్రమం నిర్వహించారు. ఉద్యమకారులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాల స్వాములకు నివాళులర్పించారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ఉద్యమం 10 సంవత్సరాల పాటు విద్యుత్ చార్జీలలను పాలకులు పెంచకుండా, విద్యుత్ రంగాన్ని ప్రవేటీకరించకుండా అడ్డుకోగలిగిందన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపును కూటమి ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకుఉల కె.రత్నాజీ, ఉండవల్లి కృష్ణారావు, అయినపర్తి శ్రీనివాసరావు, చాపల నీలం తదితరులు పాల్గొన్నారు.

రెవరెండ్ జయరావు జన్మదిన వేడుకలు

దేవరపల్లి: ఏలూరు పీఠాధిపతి రెవరెండ్ జయరావు పొలిమెర 59వ జన్మదిన వేడుకలను దేవరపల్లి మండలం గౌరీపట్నంలోని నిర్మలగిరి పుణ్యక్షేత్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మహారాష్ట్ర కార్డినల్ ఆస్వాల్డ్ గ్రేసిస్ వేడుకలకు హాజరై పీఠాధిపతి జయరావు పొలమెరతో కలిసి కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుణ్యక్షేత్రంలో సుమారు రూ.11 లక్షల వ్యయంతో నిర్మించిన విశ్రాంతి భవనాన్ని కార్డనల్ ఆస్వాల్డ్ గ్రేసిస్, పీఠాధిపతులు ప్రారంభించారు.

నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి



సమిశ్రగూడెంలో నిమజ్జన ప్రాంతాలను పరిశీలిస్తున్న డీఎస్పీ దేవకుమార్

నిడదవోలు రూరల్: గణనాథుడి విగ్రహాల నిమజ్జంలో ఉత్సవ కమిటీల సభ్యులంతా తగిన జాగ్రత్తలు పాటించాలని కొవ్వూరు డీఎస్పీ పి.దేవకుమార్ సూచించారు. మండలంలోని సమిశ్రగూడెంలో పశ్చిమడెల్టా కాల్వ ప్రాంతంలోని నిమజ్జనానికి సంబంధిన ప్రదేశాలను గురువారం ఆయన పరిశీలించారు. పోలీస్‌శాఖ నుంచి ప్రతి మండపానికి అనుమతులతో పాటు క్యూఆర్ కోడ్ కేటాయించామన్నారు. నిమజ్జన తేదీలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు ముందుగా సమాచారం ఇవ్వడంతో పాటు ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలను ముగించాలన్నారు. ఎస్సై ఎల్.బాలాజీ సుందరరావు, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగు జాడల్లో నడవాలి



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రాజు

గోపాలపురం: నేటి యువత బాబా సాహెబ్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పిలుపునిచ్చారు. మండలంలోని జగన్నాధపురం గ్రామంలోదాత కాట్రగడ్డ సురేష్ ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొర్లపాటి రాము కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే తలారి పరామర్శ



సత్తిబాబును పరామర్శిస్తున్న తలారి వెంకట్రావు

చాగల్లు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు గురువారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా నందిగంపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు మారిశెట్టి సత్తిబాబును పరామర్శించి త్వరగా ఆరోగ్యంగా కొలుకోవాలని తలారి అకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంఠమణి రమేష్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి పరిమిసోమరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్టా కొండలరావు, ఎంపీపీ మట్టా వీరాస్వామి, కొవ్వూరు పట్టణ, చాగల్లు మండల పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, మట్టా వెంకట్రావు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్ట్

నిడదవోలు రూరల్: మండలంలోని రావిమెట్ల శివారు పొలాల్లో కోడి పందేలు నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై ఎల్.బాలాజీ సుందరరావు గురువారం తెలిపారు. ఈనెల 27వ తేదీన బుధవారం సాయంత్రం రావిమెట్ల వద్ద కోడిపందేలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో సిబ్బందితో కలిసి దాడులు చేయగా ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ వారి వద్ద నుంచి చేసి రూ.10,500 నగదు, మూడు కోళ్లను సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

తెలికిచెర్లలో మొదటి ఊరేగింపు



లక్ష్మీగణపతిని ట్రాక్టరుపై ఊరేగిస్తున్న ఉత్సవ కమిటీ

నల్లజర్ల: వినాయక చవితి ఉత్సవాలలో మండలంలోని తెలికిచెర్లలో మొదటి రోజునే బుధవారం భారీ స్థాయిలో ఊరేగింపులు నిర్వహించారు. ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో కొత్తపేట లక్ష్మీగణపతి ఆలయం వద్ద వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం పూజాధికాలు పూర్తికాగానే భారీ ఊరేగింపుతో విచిత్రవేషాలు, భేతాళడ్యాన్సులు, బుట్టబొమ్మలు మేళ, తాళాలతో బాణా సంచా కాల్పులతో నిర్వహించారు. నాలుగవ రోజు అన్నదానం కార్యక్రమం 5వ రోజున నిమజ్జనోత్సవం జరుగనుందని కమిటీ సభ్యుల తెలిపారు. వాకాలవెంకన్న వారివీధిలో వరసిద్ధి వినాయక ఊరేగింపు సందర్భంగా మహిళల కోలాట భజనలతో వైభవంగా ఊరేగింపు జరిగింది.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

గోపాలపురం: గోపాలపురం మండలం జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం ఎస్.ఎస్.ఎస్ కుమారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీ నిడదవోలు మండలం తిమ్మరాజు పాలెంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన కరిష్మా, వరలక్ష్మి, అలేఖ్యా (స్టాండ్‌బై)లో ఎంపికై నట్లు వెల్లడించారు.

బ్యాడ్మింటన్ పోటీలకు నలుగురు విద్యార్థులు

నిడదవోలు రూరల్: మండలంలోని సమిశ్రగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు మురాల సతీష్, మంగం స్నిగ్ధలత, తొర్లపాటి యశ్వంత్ కుమార్, కె.జగదీష్‌లు ఎంపికై నట్లు పాఠశాల హెచ్‌ఎం కె.జిలానీ గురువారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్, ఉపాధ్యాయులు అభినందించారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో హెచ్‌ఎం, పీఈటీలు

వైఎస్సార్ సీపీ ఇంటలెక్చువల్స్ ఫోరం కార్యదర్శిగా అబ్బులు



తాళ్లపూడి(కొవ్వూరు): మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామయ్య (అబ్బులు) వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఇంటలెక్చువల్స్ ఫోరం కార్యదర్శిగా ఎన్నికయ్యారు. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. బండి అబ్బులు పార్టీ ప్రారంభించిన నాటి నుంచి క్రియాశీలకంగా వ్యహరిస్తున్నారు. ఆయన గతంలో ఏఎంసీ చైర్మన్‌గాను విధులు నిర్వహించారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

నిడదవోలు: సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విజయవాడ డాన్ బాస్కో నవజీవన బాల భవన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీ తేజ సూచించారు. ఉండ్రాజవరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీడీపీఓ ఎం.ఆశారోహిణి అధ్యక్షతన అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సైబర్ కేటుగాళ్లు లక్కీ డ్రా ,ఉచిత రీఛార్జ్, గిఫ్ట్ కూపన్లు వంటి తదితర ఉచిత డబ్బును పొందే మార్గాలను ఆశ చూపి, బ్యాంకులో డబ్బును కొల్లగొడుతున్నారన్నారు. నేరం జరిగిన గంటలోపే 1930 నంబర్‌కు కాల్ చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ సరస్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాలి

నిడదవోలు: ప్రకాశం జిల్లా చేవూరులో ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్ర సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు నిడదవోలు బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఆర్.ప్రేమ, కట్టా సుకృతలు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం ఎస్.అరుణ రాజేశ్వరి ఫిలిప్ గురువారం తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే తలారికి సత్కారం



తలారి వెంకట్రావును సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

చాగల్లు: చాగల్లులో తెలగ సంఘం ఆధ్వర్యంలో వినాయకుడి గుడి వద్ద వేదపండితులు లింగాల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు పాల్గొని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవకమిటీ నిర్వాహకులు గండ్రోతు సురేంద్రకుమార్, తెలగా సంఘం పెద్దలు ఆయనను ఘనంగా సత్కరించారు.